క్లుప్తంగా

శ్రీనివాసరెడ్డికి బూచేపల్లి పరామర్శ



శ్రీనివాసరెడ్డిని పరామర్శిస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి

ముండ్లమూరు: మండలంలోని ఈదర గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈదర సర్పంచ్ భర్త వంగల శ్రీనివాసరెడ్డిని దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి శనివారం పరామర్శించారు. శ్రీనివాసరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. వైద్యశాలలో చికిత్స అనంతరం ఇంటికి చేరుకొని విశ్రాంతి తీసుకుంటున్నాడు. సమాచారం తెలుసుకున్న శివప్రసాదరెడ్డి ఈదర గ్రామానికి చేరుకొని శ్రీనివాసరెడ్డిని పరామర్శించారు. ప్రమాదానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సూదిదేవర అంజయ్య, సర్పంచ్‌ల సంఘ మండల మాజీ అధ్యక్షుడు చింతా శ్రీనివాసరెడ్డి, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బిజ్జం సుబ్బారెడ్డి, నాయకులు అబ్బుని అంజిరెడ్డి ఉన్నారు.

పదోన్నతిపై వెళ్లిన ఉద్యోగులకు వీడ్కోలు



బ్యాంకు ఉద్యోగులను సత్కరిస్తున్న మేనేజర్

తాళ్లూరు: మండలంలోని బొద్దికూరపాడు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో పనిచేస్తూ పదోన్నతిపై వెళ్లిన ముగ్గురు ఉద్యోగులను శనివారం ఘనంగా సత్కరించారు. బ్రాంచి మేనేజర్ సంజీవరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణవంశీ, క్యాషియర్, సిబ్బంది సాయిశరత్, నాగబాబులను పలు బ్రాంచిలకు ప్రమోషన్‌పై బదిలీ అయ్యారు. ఒంగోలు బ్రాంచి బ్యాంకు అసిస్టెంట్ శ్రీనివాస శర్మ, అసిస్టెంట్ మేనేజర్ సాయిలక్ష్మి, విశ్రాంత హెచ్‌ఎం అంజిరెడ్డిలు పలువురు ఖాతాదారులు బ్యాంకు సిబ్బంది సేవలను కొనియాడారు.

కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపుపై హర్షం

దర్శి: కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలుపుపై దర్శి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్లూరి కొండారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. స్థానిక గడియారం స్తంభం సెంటర్‌లో మిఠాయిలు పంచిపెట్టి బాణసంచా కాల్చి తమ ఆనందం వ్యక్తం చేశారు. కొండారెడ్డి మాట్లాడుతూ బీజేపీ చేస్తున్న దుర్మార్గాలకు ప్రజలు విసిగి పోయారన్నారు. సామాన్య ప్రజల రక్తాన్ని పీల్చుకుని తింటున్న మోదీ రానున్న ఎన్నికల్లో గద్దె దిగటం ఖాయమని చెప్పారు. కార్యక్రమంలో ఎస్సీసెల్ అధ్యక్షుడు సిరిమల్లె సోలీస్, మండల పార్టీ అధ్యక్షుడు కర్నా పుల్లారెడ్డి, నాయకులు కోటయ్య, మోజెష్, గురవయ్య, జయసింహారెడ్డి పాల్గొన్నారు.

ఏపీఈఏపీ సెట్‌కు ఏర్పాట్లు పూర్తి

మార్కాపురం: స్థానిక డాక్టర్ శామ్యూల్ జార్జి ఇంజినీరింగ్ కళాశాలలో ఏపీఈఏపీ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కళాశాల కార్యదర్శి ఆదిమూలపు విశాల్ శనివారం విలేకర్లు తెలిపారు. పరీక్ష ఈ నెల 15 నుంచి 23 వరకు ప్రతి రోజూ రెండు సెషన్స్‌లో జరుగుతుందన్నారు. కళాశాల సెంటర్‌లో 1328 మంది ఎంపీసీ విద్యార్థులు, 680 మంది బైపీసీ విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి హాజరై విద్యార్థుల కోసం కళాశాల బస్సులు ఉచితంగా నడుపుతునట్లు తెలిపారు. పెద్ద దోర్నాల, యర్రగొండపాలెం, త్రిపురాంతకం, గిద్దలూరు, బేస్తవారిపేట, తర్లుపాడు, మార్కాపురం ప్రాంతాల నుంచి ఉదయం 6 గంటలకు బస్సులు బయల్దేరుతాయని ఈ అవకాశాన్ని పరీక్ష రాసే విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు.



ఆంజనేయస్వామి మూల విరాట్



కొనకనమిట్ల: వీరాంజనేయస్వామి ఆలయంలో భక్తుల పూజలు



కొనకనమిట్ల: శ్రీవారికి పూజలు చేస్తున్న అర్చకులు

నేడు హనుమాన్ జయంతి

బేస్తవారిపేట: మండలంలోని పాపాయిపల్లె, బేస్తవారిపేటలోని వీరాంజనేయస్వామి, రాములవారి ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు ఆదివారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సుప్రభాతసేవ, పంచామృత అభిషేకాలు, ఆకుపూజ, సహస్రనామ అర్చనలు, భజన కార్యక్రమాలు, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. పాపాయిపల్లెలో రాత్రికి కులుకు భజన, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

వేడుకగా శ్రీరామనామ సప్తాహ మహోత్సవాలు

కొనకనమిట్ల: శ్రీరామనామ సప్తాహ మహోత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రం కొనకనమిట్ల సమీపంలో వెలసిన రామదూత క్షేత్రంలో 11వ సప్తాహ మహోత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. రామదూత క్షేత్ర నిర్వాహకులు, వేదపండితులు అకలంకం వెంకటరామకృష్ణాచార్యులు ఆధ్వర్యంలో ముందుగా హోమాలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. శనివారం ఉభయ దాతలుగా గొంట్లా కుటుంబాలకు చెందిన దంపతులు పాల్గొని స్వామివార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. రామదూత క్షేత్రంలో నిత్యం రామనామ సంకీర్తనలతో భజనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నిర్వాహకులు వెంకటరామకృష్ణాచార్యులు, యక్కంటి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

హనుమజ్జయంతికి ఏర్పాట్లు పూర్తి

కురిచేడు: హనుమజ్జయంతి సందర్భంగా హనుమాన్ ఆలయాల్లో ఉత్సవాలు మూడు రోజులు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలోని ఆవులమంద, రామాంజనేయ కాలనీ, కురిచేడు, బోధనంపాడు, పొట్లపాడు, కాటంవారిపల్లె, పడమర గంగవరం, పెద్దవరం గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయాల్లో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. అన్న సంతర్పణలు చేస్తారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు చేస్తారు.

కాటంవారిపల్లెలో మూడు రోజులపాటు ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ఆదివారం స్వామివారికి అభిషేకాలు, కోలాట ప్రదర్శన, సోమవారం గమిడి దేవతలకు పూజలు, సీతాలమ్మకు పూజలు, గ్రామోత్సవం, మంగళవారం శాంతి హోమం, అన్నదానం, కోలాటం, విద్యుత్ ప్రభ ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

ఆంజనేయుడికి వడమాల

మార్కాపురం: పట్టణంలోని నాగులపుట్ట వీరాంజనేయస్వామి ఉత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారిని వడలతో ప్రత్యేకంగా అలంకరించారు. హనుమాన్ జయంతి ఉత్సవాలను గత 4 రోజులుగా వైభవంగా నిర్వహిస్తున్నారు. శనివారం స్వామివారికి శుభ్రబాత సేవా, పంచామృత అభిషేకాలు చేసిన అనంతరం ఉదయం వడలతో అలంకరించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నూకల శ్రీనివాసరావు, గోపిశెట్టి కొండయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

శ్రీవారికి పూజలు

కొనకనమిట్ల: నమో వేంకటేశాయా నమోనమః అంటూ వెలుగొండ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రీవారికి నైవేద్యాలు సమర్పించి పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రసాదాచార్యులు శ్రీలక్ష్మీ అలివేలు మంగ వెలుగొండ వెంకటేశ్వరస్వామి వార్లను పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ఈఓ ఈదుల చెన్నకేశవరెడ్డి, చైర్మన్ సానికొమ్ము తిరుపతిరెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు. వాగుమడుగు పంచాయతీ రేగడపల్లి గ్రామం వెంకటేశ్వరస్వామి ఆలయంలో గోవిందా.. గోవిందా అంటూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వెంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులకు, అభయాంజనేయ స్వామికి అర్చనలు, అభిషేకాలు విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు విజయకాంత్ శర్మ భూదేవి, శ్రీదేవి సమేత వెంకటేశ్వరస్వామి వార్లను పూలతో అలంకరించారు.



కొనకనమిట్ల: పట్టాభిషేకంలో పాల్గొన్న భక్తులు



వడలతో ఆంజనేయస్వామి అలంకరణ

సీఎం జగనన్న వెంట ప్రజలు



పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

మార్కాపురం టౌన్: రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఇవ్వడంతో పాటు నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం, సాయంత్రం 19వ వార్డు 11 సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ జగనన్న అధికారంలోకి వచ్చిన వెంటనే 1.25 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చారన్నారు. సచివాలయ వ్యవస్థ రూపకల్పనతో ప్రజల వద్దకే పరిపాలనను తీసుకొచ్చారన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ నూతన అధ్యాయనం అని ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ నేరుగా అందుతున్నాయని, పథకాల కోసం మధ్య వర్తులను సంప్రాదించాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలకు పొందిన లబ్ధి పత్రాలను వారికి అందించి, వారి యోగ క్షేమాలను ఆప్యాయంగా నవ్వుతు తెలుసుకున్నారు. ప్రతి కుటుంబంలోని మహిళకు ప్రభుత్వం ద్వారా వచ్చిన పథకాలను వివరించారు. ప్రభుత్వంలో తమకు సంక్షేమ పథకాల వలన లక్షల రూపాయల లబ్ధి చేకూరటంతో ఆర్థికంగా ఇబ్బందులు తప్పాయని లబ్ధిదారులు ఎమ్మెల్యేకు తెలిపారు. కాగా ఎమ్మెల్యే కేపీని ఘనంగా పూలతో స్వాగతం పలికారు. మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల కృష్ణ, వైస్ చైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్‌లు కె. రంగలక్ష్మమ్మ, దొడ్డా భాగ్యలక్ష్మి, రంగయ్య, హర్షిత బాబి, వనజాక్షి, నాసర్‌వలి, ఎం.శ్రీను, షెక్షావలి, మార్కెట్ యార్డు చైర్మన్ జి. శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్, బండారు శ్రీను, రోజ్‌లిడియా, కరీంబాషా, అంగం నాగ సుధీర్, బాల సుబ్బారావు, నాలి కొండయ్య, కమీషనర్ గిరి కుమార్ పాల్గొన్నారు.

అక్రమ మట్టి రవాణా అడ్డగింత

కొమరోలు: మండలంలో అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లను శనివారం రెవెన్యూ సిబ్బంది అడ్డుకున్నారు. మండలంలోని రెడ్డిచెర్ల గ్రామంలోని చెరువులో 8 ట్రాక్టర్ల ద్వారా జేసీబీ సహాయంతో అక్రమంగా మట్టి తవ్వకాలను చేపట్టారు. తహసీల్దార్ రమాదేవికి సమాచారం రావడంతో వెంటనే తహసీల్దార్ రమాదేవి బ్రాహ్మణపల్లె, రెడ్డిచెర్ల వీఆర్‌ఓలు ఓబులపతి, పాండులను పురమాయించి అక్రమ మట్టి తోలకాలను అడ్డుకోవాలని ఆదేశించగా వారు అక్కడకు చేరుకుని మట్టి తోలకం నిలిపివేశారు. తహసీల్దార్ రమాదేవి మాట్లాడుతూ అక్రమంగా మట్టి తోలకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని, వ్యవసాయ పొలాలకు మట్టిని తోలుకోవాల్సిన రైతులు ఇరిగేషన్ అధికారుల వద్ద అనుమతులు పొందాలన్నారు.

గంజాయి స్వాధీనం

మార్కాపురం: పట్టణంలోని బాపూజీ కాలనీ సమీపంలో ఉన్న ఎరుకల కాలనీలో ఒక మహిళ దగ్గర 30 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొన్న పోలీసులు సదరు మహిళను అదుపులోకి తీసుకున్నారు. అందిన సమాచారం మేరకు ఆ దాడి చేసినట్లు తెలిపారు.

కన్నుల పండువగా శాంతి కల్యాణం

మార్కాపురం టౌన్: శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి శాంతి కల్యాణం అర్చకులు శనివారం కన్నుల పండువగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి మూలవిరాట్‌కు అర్చకులు, అర్చక బృందం ఆధ్వర్యంలో అభిషేకాలు, విష్ణు సహస్రనామ పారాయణం, అర్చన, అష్టోత్తర పూజలు నిర్వహించారు. అలాగే రాజ్యలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలను అర్చకులు నిర్వహించారు. అనంతరం ఉదయం 11 గంటలకు ఆలయ మధ్య రంగ మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై ప్రత్యేక పూల అలకరణలో ఉభయ దేవేరులతో చెన్నకేశవ స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ప్రతిష్ఠించారు. వేద మంత్రాల మధ్య చెన్నకేశవ స్వామివారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయ ఈవో జి. శ్రీనివాసరెడ్డి, చైర్మన్ పి. కేశవరావు, ధర్మకర్తలు, గౌరవాధ్యక్షులు రామడుగు కోటేశ్వరరావు, కోశాధికారి పెరుమాళ్ల కోటేశ్వరరావు, కార్యదర్శి రామడుగు వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు నిధులు

యర్రగొండపాలెం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు–నేడు కింద ప్రభుత్వ పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల పక్కా భవనాలు నిర్మించేందుకు నిధులు మంజూరయ్యాయని ఎంఈవో పి.ఆంజనేయులు తెలిపారు. మండలంలోని చెన్నరాయునిపల్లెలో రెండు కేంద్రాలు, వీకే నగర్, వీరభద్రాపురం, అమానిగుడిపాడు గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను నిర్మించేందుకు ఒక్కో కేంద్రానికి రూ.12 లక్షలు చొప్పున మంజూరయ్యాయని తెలిపారు. ఈ భవనాలను జూన్ నెలాఖరులోపు పూర్తి చేయాలని ఆయా కేంద్రాల కమిటీలను ఆదేశించారు. నాడు–నేడు కింద మండలంలోని 17 పాఠశాలల్లో రెండో దశ పనులు జరుగుతున్నాయని వివరించారు.

మంత్రి సురేష్‌ను కలిసిన డీఎస్పీ



మంత్రి సురేష్‌కు పూల కుండీ అందిస్తున్న డీఎస్పీ రాఘవరెడ్డి



డీఎస్పీని కలిసి బొకే ఇస్తున్న జంకె వెంకట రెడ్డి



తాళ్లూరు: డీఎస్పీని సన్మానిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, వైఎస్సార్‌సీపీ నాయకులు

మార్కాపురం: మార్కాపురం డీఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జి. వీరరాఘవ రెడ్డి శనివారం మార్కాపురంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌ను కలిసి బొకే అందించారు. డివిజన్‌లోని ప్రజలకు పోలీస్ శాఖ పరంగా సహాయ సహకారాలు అందించాలని సూచించారు. డీఎస్పీని ఆయన కార్యాలయంలో రెడ్డి సంక్షేమ సేవా సంఘం సభ్యులు గుంటక సుబ్బారెడ్డి తదితరులు క్యాంప్ కార్యాలయంలో కలిసి బొకే అందించారు. డీఎస్పీని కలిసిన వారిలో రామిరెడ్డి, రమణారెడ్డి, వెన్నా వెంకటరెడ్డి, నరసింహారెడ్డి, మల్లారెడ్డి, రామకృష్ణరెడ్డి, యోగిరెడ్డి, చిన్నవెంకటరెడ్డి తదితరులున్నారు.

డీఎస్పీని కలిసిన జిల్లా అధ్యక్షుడు జంకె

మార్కాపురం టౌన్: వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి శనివారం సాయంత్రం మార్కాపురం డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జి. వీరరాఘవ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జంకె వెంట ఏపీపీ గాంధీరెడ్డి, పార్టీ నాయకులు మందటి మహేశ్వరరెడ్డి, పంబి వెంకటరెడ్డి ఉన్నారు.

దర్శి డీఎస్పీని కలిసిన ప్రజా ప్రతినిధులు

తాళ్లూరు: దర్శి డీఎస్పీ అశోక్ వర్ధన్‌ను శనివారం డీఎస్పీ కార్యాలయంలో తాళ్లూరు మండల ప్రజా ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ ఎంఎస్‌పీ నాగార్జున రెడ్డి, కౌన్సిలర్ వీసీ రెడ్డి, బెల్లంకొండ వారి పాలెం సర్పంచి పీఎస్ శ్రీకాంత్ రెడ్డిలు డీఎస్పీని సత్కరించారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

పొదిలి రూరల్: నగర పంచాయతీ సచివాలయం -6 పరిధిలోని బాప్టిస్టుపాలెంలో ఆదివారం సాయంత్రం 4 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ కన్వీనరు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనరు షేక్ నూర్జమాన్ తెలిపారు. మార్కాపురం ఎమ్మె ల్యే కేపీ నాగార్జునరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మార్కాపురం టౌన్: మండలంలోని రాయవరం సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తునట్లు సబ్ ఇంజినీర్ సుబ్బారాయుడు తెలిపారు. దీని వల్ల రాయవరం, ఎస్టేట్, డ్రైవర్స్ కాలనీ, ఏకలవ్య కాలనీ, యాచవరం, నాయుడుపల్లి, బొడపాడు గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, ప్రజలు సహకరించాలని కోరారు.

నేడు అర్ధవీడులో మెగా వైద్య శిబిరం

గిద్దలూరు రూరల్: డా.బ్రహ్మానందరెడ్డి వైద్యశాల ఆధ్వర్యంలో అర్ధవీడు నారాయణపల్లె రోడ్డు ఎంపీపీ స్కూల్ ఆవరణలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు డా.బ్రహ్మానందరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీపీ, షుగర్, హిమోగ్లోబిన్, ఈసీజీ వంటి పరీక్షలను ఉచితంగా చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు. వైద్యం కోసం వచ్చిన వారికి ఉచితంగా భోజన వసతి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

ప్రైవేటు పాఠశాలల్లో విద్యకు దరఖాస్తు చేసుకోవాలి

గిద్దలూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలల్లో 1 వ తరగతి ఉచితంగా చదివేందుకు పేదలకు అవకాశం కల్పించిందని ఎంఈఓ నరసింహారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాహక్కు చట్టం ప్రకారం పేదలకు వారు కోరుకునే ఏ ప్రైవేటు పాఠశాలల్లో నైనా సరే ఉచితంగా చదువుకునే అవకాశం కల్పించింది. అందు కోసం ఈ నెల 15వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

పుల్లలచెరువులో ఆధార్ క్యాంపు

పుల్లలచెరువు: పుల్లలచెరువు సచివాలయం-2 పరిధిలో ఆధార్ క్యాంపును సోమ, మంగళవారాల్లో ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీవో రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ మేరకు ఆమె శనివారం ఆమె ప్రకటన విడుదల చేశారు. సచివాలయం పరిధిలో ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వలంటీర్లు కూడా ప్రజలకు అవగాహన కల్పించి ఆధార్ చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రైతు భరోసాకు మరో అవకాశం

పుల్లలచెరువు: రైతు భరోసాకు ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించిందని వ్యవసాయాధికారి సుధీర్‌బాబు తెలిపారు. ఆయన శనివారం మాట్లాడుతూ ఈ ఏడాది కొత్తగా అర్హులైన రైతులు, ఇంతవరకు దరఖాస్తు చేసుకోని రైతులు సమీప ఆర్బీకేలను సందర్శించి దరఖాస్తులు ఈ నెల 18వ తేదీ లోపు చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న వ్యవసాయ సహాయకులు కూడా రైతులను విచారించి అర్హులను గుర్తించి దరఖాస్తు చేసుకునేలా చూడాలని వ్యవసాయాధికారిసూచించారు.

సచివాలయ అడ్మిన్‌పై కేసు నమోదు

మార్కాపురం: పట్టణంలోని 9వ సచివాలయం వలంటీర్‌ను వేధించిన కేసులో ఆ సచివాలయ అడ్మిన్ పై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఏఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తునట్లు చెప్పారు.

ఉచిత విద్య కోసం దరఖాస్తు చేసుకోవాలి

యర్రగొండపాలెం: ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యను అభ్యసించేందుకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఈ నెల 15వ తేదీతో ముగుస్తుందని ఎంఈవో పి.ఆంజనేయులు తెలిపారు. విద్యా హక్కు చట్టం కింద ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశం పేద విద్యర్థులకు వరమని, బీపీఎల్ కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం

మార్కాపురం: లోక్ అదాలత్‌తో కక్షిదారులకు సత్వర న్యాయం లభిస్తుందని మార్కాపురంలోని జిల్లా 7వ అదనపు ఇన్చార్జి జడ్జి రాజవెంకటాద్రి అన్నారు. శనివారం కోర్టు ప్రాంగణంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ప్రజలు లోక్ అదాలత్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. 648 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. జూనియర్ సివిల్ జడ్జి యం. కరీముల్లా, సెకెండ్ క్లాస్ మ్యాజిస్ట్రేట్ యస్. కుమారి ప్రిసైడింగ్ ఆఫీసర్లుగా, సీనియర్ న్యాయవాదులు ఏ. ఉషశ్రీ, టి. వెలుగొండయ్య, యస్. కరీమున్నిసా బేగం, డి. సురేష్ బెంచి సభ్యులుగా వ్యవహరించారు.

రాజీయే రాజమార్గం

దర్శి: కోర్టుల చుట్టూ తిరిగి డబ్బు, సమయం వృథా చేసుకోవడం కంటే రాజీ చేసుకోవడం రాజమార్గమని సీనియర్ సివిల్ జడ్జి జీఎల్‌వీ ప్రసాద్ అన్నారు. స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం నేషనల్ లోక్ అదాలత్ జరిగింది. ప్రసాద్ మాట్లాడుతూ వివాదాలకు వెళ్లి కక్షలు కార్పణ్యాలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరిగితే డబ్బు నష్ట పోతారని చెప్పారు. మంచి, మానవత్వంతో ఆలోచించి ఇరువురు రాజీ చేసుకుంటే ఇద్దరూ గెలిచినట్లేనని స్పష్టం చేశారు. జూనియర్ సివిల్ జడ్జి జీపీఎల్ సరస్వతి మాట్లాడుతూ భూమిలో పండిస్తేనే మనం తింటామని, రైతు బాగుంటే రాజ్యం బాగుంటుందని చెప్పారు. అలాంటి భూమిలో వివాదాలు పెట్టుకుని పంటలు వేసుకోకుండా స్టేలు తెచ్చుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. రైతు పండించే పంటను ఆ సంవత్సరం కోల్పోతే మరుసటి సంవత్సరం ఆ భర్తీని తీర్చలేరని పేర్కొన్నారు. రాజీ చేసుకుంటే అందరికీ మంచిదన్నారు. డీఎస్పీ అశోక్‌వర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో కక్షలకు వెళ్లి వివాదాలు పెంచుకుంటే కుటుంబాలు వీధుల పాలవుతాయని హెచ్చరించారు. రాజీ చేసుకుంటే ఎవరికీ ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. లోక్ అదాలత్‌లో 80 క్రిమినల్ కేసులు, 14 సివిల్ కేసులు, రూ. 80 లక్షల నగదు రాజీ చేశారు. కార్యక్రమంలో సంఘ సేవకులు జీవీ రత్నం, న్యాయవాదులు సురేష్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

రాజీ మార్గం ద్వారా కేసుల పరిష్కారం

గిద్దలూరు రూరల్: కక్షిదారులు రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవాలని గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.దేవేంద్రరెడ్డి అన్నారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఆవేశంలో చేసిన పొరపాట్ల వల్ల అనవసరంగా కేసుల్లో ఇరుక్కుని జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. మొత్తం 548 కేసులు పరిష్కరించారు. అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరిసారా దానమ్మ, మేజిస్ట్రేట్ టి.శ్రీనివాసులు, బార్ అసోషియేషన్ అధ్యక్షుడు యాషిన్ బాష, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది వరలక్ష్మి, పారా లీగల్ వలంటరీ మధు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి జీఎల్‌వీ ప్రసాద్



మాట్లాడుతున్న జడ్జి రాజావెంకటాద్రి